Reg. No. 1118. విడిపత్రం ఒక అణా.

ఆంధ్రపత్రిక

316308

Founder: K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY. 14-4-1945 No. 12

అమెరికా అధ్యక్షులు రూజువెల్ట్ ఆకస్మిక మరణం

రక్తనాళాలు బ్రద్దలవడంవల్ల సంభవించింది

గురువారం మధ్యాహ్నం జరిగినట్లు వైట్‌హౌస్ ప్రకటన

ఉపాధ్యక్షులు ట్రూమన్ అధ్యక్షులౌతారు

వాషింగ్టన్, ఏప్రిల్ 12: నేడు మధ్యాహ్నం అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వాధ్యక్షులు రూజ్వెల్టుగారు 'వారంస్ప్రింగ్సు' అనే చోట, రక్తనాళములు పగిలిపోవటంచేత ఆకస్మికంగా మరణించినారు.

సంయుక్తరాష్ట్ర ప్రభుత్వపు ఉపాధ్యక్షులు సెనెటర్ హారీ ట్రూమన్‌గారు అధ్యక్షపదవిని అధిష్ఠించుతారు.

ట్రూమన్‌గారిని వైటుహౌసుకు పిలువనంపించారు. రూజ్వెల్టు సతీమణి ట్రూమన్‌గారికి రూజ్వెల్టు మరణవార్తను తెలియజేసెను. 'మంత్రివర్గ సమావేశం ఏర్పాటుచేయబడినది' అని వైటుహౌసునుంచి ప్రకటన వెలువడింది.

రూజ్వెల్టు కొడుకులకు తల్లి సందేశము

రూజ్వెల్టుగారి కుమారులు నలుగురు యుద్ధంలో పనిచేస్తున్నారు. వీరి నలుగురికి రూజ్వెల్టుసతి ఈక్రింది సందేశం అంపెను. "అధ్యక్షుడు ఈ మధ్యాహ్నం దీర్ఘనిద్ర నొందినాడు. లోకం కోరిన విధంగా కడవరకూ, తన ధర్మాన్ని నిర్వర్తించి, వీరస్వర్గాన్ని చూరగొన్నాడు. మీ అందరికీ నా ఆశీస్సులు. ప్రేమపూర్వకంగాను, మీతల్లి."

శనివారంనాడు అంత్యక్రియలు

శనివారం సాయంత్రం వైటుహౌసులోని తూర్పుగదిలో అంత్యక్రియలు జరుగుతవనీ, ఆదివారం సాయంత్రం హైడుపార్కులో శవఖననం జరుగుతుందనీ ప్రకటించబడెను.

ప్రజాందోళన

వైటుహౌసునుంచి ప్రకటన వెలువడిన ఉత్తరక్షణంలో రేడియో ద్వారాను, తంతివార్తలమూలంగాను సంయుక్తరాష్ట్రాలు మూలమూలలకూ ఈ వార్త వ్యాపించింది. ఇండ్లల్లోనుంచి అనేకమంది వీధుల్లోకి పరుగెత్తుకొచ్చి పెద్దగా కేకలు వేస్తూ ప్రజలకీ వార్త వినిపించారు. ఎక్కడ సినిమాలు అక్కడ ఆగిపోయినవి. సినిమా మేనేజరులు స్టేజీలమీద కెక్కి ఈ హఠాన్మరణ వార్తను ప్రేక్షకులకు వినుపించసాగారు.

రూజ్వెల్టుగారు 'వారంస్ప్రింగ్సు' వద్ద హెచ్చుగా వుంటున్నారు. రూజ్వెల్టుగారి భార్యయున్నూ, రూజ్వెల్టుగారి స్వంత వైద్యులున్నూ ఈ మధ్యాహ్నం వాషింగ్టనునుంచి బయలుదేరి 'వారమ్‌స్ప్రింగ్సుకు' విమానంమీద వెళ్లుతారని అధ్యక్షుని కార్యదర్శి స్టీవెన్ అర్లీగారు తెలియజేశారు.

ట్రూమన్‌గారు తమ ఆఫీసులో పనిచేసుకుంటూ వుండగా రూజ్వెల్టు మరణవార్త వారికి అందజేయబడింది. వెంటనే వారు కారులో 'వైటుహౌసు'కు బయలుదేరి వెళ్లారు. కొత్త అధ్యక్షుడు వెంటనే ప్రమాణం పుచ్చుకొని, అధ్యక్షపదవి నధిష్ఠించగలడని ట్రూమన్‌గారి సహోద్యోగి మాట్‌కోనలీగారన్నారు.

గ్రీన్‌విచ్ టైము ప్రకారం రూజ్వెల్టుగారు రాత్రి 8 గంటలా 35 నిమిషాలకు తమ వేసవి విశ్రాంతి భవనంలో గతించినట్లు తెలుస్తున్నది.

'సిస్కో' కాన్ఫరెన్సు వాయిదాపడవచ్చు

రూజ్వెల్టు అధ్యక్షుని హఠాన్మరణంవల్ల శాన్‌ఫ్రాన్‌సిస్కో మహాసభ వాయిదా వేయవలసివచ్చునని అమెరికా ప్రభుత్వ విదేశ వ్యవహార సంఘాధ్యక్షులున్నూ, సిస్కో మహాసభకు అమెరికా ముఖ్యప్రతినిధులలో నొకరైన టాంకోనల్లీగారు ప్రకటించారు.

పూర్వాపర సందర్భాలు

రూజ్వెల్టుగారు నాలుగవ తూరి సంయుక్తరాష్ట్ర ప్రభుత్వానికి అధ్యక్షులుగా ఎన్నుకొనబడి, ఎన్నికలు జరిగిన కొలది మాసములలోనే విగతజీవులైనారు. అమెరికాకు నాలుగుమారులు అధ్యక్షులుగా వరింపబడినవారు ఇంతవరకు రూజ్వెల్టుగారొక్కరే.

ఆచారాన్ననుసరించి ఉపాధ్యక్షులైన సెనెటర్ హారీ ట్రూమన్‌గారు అధ్యక్షులౌతారు. రూజ్వెల్టుగారు గత నవంబరు మాసంలో నాలుగవ తూరి అధ్యక్షులుగా ఎన్నుకొనబడి, 1945 జనవరి 20 వ తేదీన అధ్యక్షపదవిని అధిష్ఠించారు.

అటుతరువాత కొలది రోజుల్లోనే 'యాల్టా' సమావేశానికి పయనమైనారు. క్రిమియా సమావేశం కాలంలో వెలువడిన ఫోటోలనుబట్టి రూజ్వెల్టు అప్పటికే జబ్బుగా కనుపించినారు. అప్పుడు పత్రికలలో ఈ విషయాన్ని గురించి చాలామంది వ్యాఖ్యానించారుకూడాను.

కొంతకాలంనుంచి రూజ్వెల్టుగారిని [illegible] వైద్యులు పరీక్షించుచునేవున్నారు. స్వంత డాక్టరు అడ్మిరల్ రాస్‌మెకిన్‌టైరుగారు ఎప్పుడూ వెంటనంటే వుండేవారు.

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా రూజ్వెల్టుగారు తమ ఆరోగ్యంనిమిత్తమై చాలాసార్లు శెలవుపుచ్చుకుంటూ వచ్చారు. ఆశెలవు లప్పుడే చాలా ప్రధానమైన అంతర్జాతీయ సమావేశాలు కొన్ని జరగటం కూడా సంభవించినది. అట్లాంటికుఛార్టరు సృష్టింపబడినసమావేశం అందులో ఒకటి.

గత వేసవిలో అధ్యక్షులవారికి చేసిన జబ్బు నిమ్మళించినతరువాత, రూజ్వెల్టుగారి ఆరోగ్యం వారి వయస్సులో వుండతగినంత చక్కగా వున్నదని డాక్టరులు ప్రకటించారు. అయినా అధ్యక్షుని తేజోవిహీనతే మాత్రం ప్రజలను కలవరపెట్టసాగింది. శరీర దౌర్బల్యంవల్ల రూజ్వెల్టుగారు ఎన్నికలలో పోటీ చేయరేమోనని కూడా కొందరు భావించక పోలేదు.

రూజ్వెల్టుగారికి శైశవంలో పక్షవాతం సంభవించి, చిన్నతనంలోనే కాళ్లు పట్టుకపోతూ వచ్చినవి. కాని, ఆయన ఈ జబ్బును లక్ష్యంచేసే వాడు కాదు. 'వైటుహౌసు'లో తన స్వంత కొలనులో ఆహరహమూ ఈతలీదుతూ వ్యాయామం చేసేవారు. చిన్నతనంలో కలిగిన ఈ పక్షవాతం వల్లనే ఆరోగ్యం కోసం రూజ్వెల్టుగారు తరుచుగా 'వారమ్‌స్ప్రింగ్సు'కు వెళ్లుతుండేవారు.

'యాల్టా' సమావేశంనుంచి తిరిగి రావటంతోటే రూజ్వెల్టుగారు తమ దైనందిన కార్యక్రమాన్ని క్రమంగా నిర్వర్తిస్తూవచ్చారు. ప్రతివారం రెండుదఫాలు పత్రికా విలేఖరుల సమావేశం కూడా జరుపుతూండేవారు. జర్మను యూ-బోట్లను ప్రతిఘటించి మిత్రబలాలు గాంచిన విజయాన్ని గురించి గురువారంనాడు చర్చిలు రూజ్వెల్టుగార్లు ఉభయులూ కలిసి ఒక ప్రకటన చేశారు. ఉద్యోగరీత్యా రూజ్వెల్టుగారు చేసిన ఆఖరు ప్రకటన ఇదేను.

చర్చిలు పరితాపము

లండను, ఏప్రెల్ 13: రూజ్వెల్టు మరణవార్త లండనులో పిడుగుపడ్డట్టయింది. చర్చిలుకూ రూజ్వెల్టుకూ గల గాఢమైత్రివల్ల వ్యక్తిగతంగానూ అధికారరీత్యానూ చర్చిలుగారి కీవార్త గుస్సగాంగా వుంటుంది. అయినప్పటికి ఈ రాత్రి అధికారప్రకటన ఏదీ వెలువడను. చర్చిలుగారు కామన్సుసభలోనే మొట్టమొదటిసారి రూజ్వెల్టు మరణాన్నిగురించి బహిరంగ ప్రకటన చేస్తారట.

ట్రూమన్ అమెరికా అధ్యక్షుడైనారు

వాషింగ్టను, ఏప్రిల్ 12: ట్రూమన్‌గారు ప్రమాణము స్వీకరించి, నేటిరాత్రి 11-9 నిమిషాలకు అమెరికా సంయుక్తరాష్ట్రాల 32 వ అధ్యక్షులుగా పదవిని అధిష్ఠించినారు.

సిస్కో సమావేశం అనుకున్న తేదికి జరుగును

శాన్‌ఫ్రాన్‌సిస్కో సమావేశం అనుకున్న తేదికి జరుగగలదని అధ్యక్షులు ట్రూమన్‌గారు ప్రకటించినారు.

జర్మన్ ప్రజాస్వామికానికి జన్మస్థానమైన వీమర్ పతనం

బర్లిన్ ఇక 57 మైళ్లే!

పారిస్, ఏప్రెల్ 12: అమెరికన్ 9వ సైన్యం తాలూకు బలగాలు ఇవ్వాళ ఎల్బీనదిని దాటాయి. ఇక్కడినుంచి బర్లిన్‌కు 57 మైళ్లు. ఈ బలగాలిప్పుడు ఆ మార్గంపై విజృంభిస్తున్నాయి.

1919 లో కైజరు పదభ్రష్టత అనంతరం జర్మన్ ప్రజాస్వామికానికి జన్మస్థలమైన వీమర్ మిత్రసేనల వశమైంది. మిత్రసేనలు పట్నం శివార్లలోకి చేరేటప్పటికి పట్నం అధికారుల తరఫున ఒకవ్యక్తి లొంగిపోతున్న సమాచారం అందచేశాడు.

బ్రిటిష్ బలగాలు బ్రెమెన్ పై పెద్ద పెట్టున ముట్టడి జరుపుతున్నట్లు జర్మన్లు ప్రకటించారు.

హానోవర్‌కు ఈశాన్యాన 25 మైళ్ళలో ఉన్న సెల్లీపట్నం మిత్రసేనల వశమైంది. ఈ పట్నంలోనే జర్మనులు యోగించే విషవాయువులను తయారుచేసే ఫాక్టరీ ఉంది. వెసెర్‌నది పడమటి చివరను జర్మన్లకు గల ఆఖరిస్థావరం రెకోకూడా మిత్రసేనల వశమైంది.

అమెరికను 11 వ కవచదళము చెకోస్లోవేకియా సరిహద్దుకు 40 మైళ్ళ లోపున ఉంది.

జర్మనీ నైఋతీ భాగంలో ఉన్న ష్వీన్‌ఫర్ట్, స్టట్‌గార్టుకు పడమటను 30 మైళ్ళల్లో ఉన్న బాడెన్, రాస్టాట్ అను పట్నాలు కూడా మిత్రసేనల వశమైనాయి.

మూడవ సైన్య బలగాలు జీనాకు దక్షిణాన శాలీనదిని దాటాయి.

'ప్రతినగరాన్ని చిట్టచివరవరకూ రక్షించాల్సిందే?'

జర్మన్లకు హిమ్లర్ ఆనతి

బర్లిన్, ఏప్రిల్ 12: జర్మను నగరాలనూ శత్రువులకు వదిలివేయరాదని, చిట్టచివరివరకూ రక్షించవలసిందే నని హెన్రిచ్ హిమ్లర్ ఉత్తరవు చేశాడు.

ఈ ఉత్తరువు ప్రకారం యుద్ధం చేయడానికి జర్మన్లకు బలగమూ, ఆయుధాలూ కూడా లేవన్నది జర్మనుకూ తెలిసిన సంగతే నని, ఏదో రికార్డులలో ఉండేందుకే ఈ ఉత్తరువు జరిగిందనీ రాయిటర్ రాజకీయ పరిశీలకుడు వ్రాశాడు.

మరణదండన

జర్మన్ నగరాలలోని సైన్యాధిపతులను విధ్యుక్తం నెరవేర్చకుండా తప్పుమార్గాన పట్టడానికి ప్రయత్నించేవారికి మరణదండన విధించడమవుతుందని హిమ్లర్, కీటెల్, బోర్మన్‌ల సంతకంతో ఒక ప్రకటన వెలువడింది.

హిమ్లర్ హిట్లర్‌ను తోసి రాజన్నది నిజమే?

హేన్రిచ్ హిమ్లర్ అడాల్ఫ్ హిట్లర్‌ను తోసి రాజని అధికారం అంతా స్వాధీనం చేసుకొన్నమాట వాస్తవమనడానికి ఆధారాలు కనిపిస్తున్నాయి. బర్లిన్ రేడియో ద్వారా వెలువడిన రెండు ప్రకటనలను బట్టి చూస్తేనూ, జర్మను వార్తా సంస్థల వార్తలు చూస్తేనూ హిమ్లరే ప్రస్తుతం జర్మనీకి సర్వాధికారిగా ఉన్నట్లు బోధపడుతోంది. ఫ్యూరర్ పదవీ, జర్మన్ సర్వసైన్యాధిపత్యం, నాజీపార్టీ నాయకత్వం కూడా అతనే వహించినట్లు తెలుస్తోంది.

ఇంతే కాదు ఇప్పటి జర్మన్ ప్రకటనలలో ఇదివరకటి మల్లేకాక, ప్రత్యేక వ్యక్తుల, సైనికుల వీర ప్రతాపాలకు సంబంధించిన అంశాలు కనపడుతున్నాయి. ఆ ప్రకటనలు కూడా లోగటి మాదిరిగా బ్రాఘంగా రావడం లేదు. పైగా సైన్యాధిపతుల పేర్లతో వెలువడుతున్నాయి.

వియన్నానుంచి బ్రినోకు గల మార్గాలు విచ్ఛేదమైనాయి

మాస్కో, ఏప్రెల్ 12: రష్యనులు వియన్నానుంచి బ్రినోకుగల రైలుమార్గాన్ని [illegible] చేశారు. వియన్నాకు తూర్పున [illegible] మైళ్ళల్లో ఉన్న గ్రాస్ ఎంజర్స్‌డార్ఫ్ అనే పట్నాన్ని పట్టుకొన్నారు.

డాన్యూబునది దక్షిణమైపు వియన్నా ఈశాన్యమూలను [illegible] జర్మన్ [illegible]

కాంగ్రెసు అభ్యర్థికి పోటీ లేదు

విశాఖపట్నం, ఏప్రిల్ 12: కేంద్ర [illegible]

అమెరికా అధ్యక్షుడు హారీ ట్రూమన్

రూజ్వెల్ట్ స్థానే ఉపాధ్యక్షుడే ఇక అధ్యక్షుడు

అమెరికా రాజ్యాంగ శాసనం ప్రకారం అధ్యక్షుడు మరణించిన వెంటనే ఉద్యోగ వ్యవధిలో శేషించిన కాలానికి ఉపాధ్యక్షుడు అధ్యక్షుడవుతాడు. ఈ సారి అధ్యక్షత వ్యవధి నాలుగేళ్లల్లోను, రూజ్వెల్టు కీర్తిశేషుడయ్యేప్పటికి నాలుగు నెలలే గడిచింది. ఇకనుంచి ఈపర్యాయం ఉపాధ్యక్షుడు హారీ ట్రూమన్ అమెరికాసంయుక్తరాష్ట్రీకులఅధ్యక్షుడు.

గాంధీజీకి కానుక

బొంబాయి, ఏప్రిల్ 24: గాంధీజీ 75 వ జయంతి సంపుటం ప్రచురించగా వచ్చిన నికరాదాయం 24 వేల రూపాయలను ఇవ్వాళ డి. జి. టెండుల్కార్, మృదుల సారాభాయి, విఠల్భాయి జవేరివగైరాలు గాంధీజీకి సమర్పించుకున్నారు.

గాంధీజీ-ఆయన జీవితము, సత్య-అహింసల ఇంగ్లీషులో 1944 అక్టోబర్ 2 న గ్రంథం ప్రచురించారు. మున్నూరు ప్రతులు అయిపోయినవి. అంతట చేకాగితం మీద ప్రతికి రూ 75/- వెలచొప్పున 250 ప్రతులు అచ్చువేశారు. ఈప్రతులు కొద్దిగా ఇంకా లభిస్తున్నవి.

కస్తూర్బా నిధి

బొంబాయి, ఏప్రెల్ 12: కస్తూర్బా గాంధీ నేషనల్ మెమోరియల్ ఫండ్ ఆంధ్రశాఖవారు తయారుచేసిన స్కీముని నిధి కార్యవర్గంవారు ఇవ్వాళ చర్చించారు. సమావేశానికి గాంధీజీ హాజరైనారు. స్కీముల విషయమై గూర్చి కమిటీ వారు చేసిన సిఫారసులు రేపటి ధర్మకర్తలసభలో [illegible]. గాంధీగారు, ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖాన్ సాయంప్రార్థనలకు [illegible].

రాజేన్‌బాబు సలహా

పాట్నా, ఏప్రెల్ 12: శ్రీ [illegible] ప్రసాద్ [illegible] రాజేన్‌బాబును చూచి మాట్లాడారు. వ్యాధులున్న ప్రాంతంలో చేయవలసిన చికిత్సాకార్యాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. బీహార్ సెంట్రల్ రిలీఫ్ ఫండ్ ట్రస్టు సౌమ్యతతో సేవచేస్తూ ఉండాలని రాజేంద్రప్రసాదుగారు సలహా చేశారట.

వైస్రాయ్ కార్యవర్గసభలో కాంగ్రెస్ వారికి స్థానం

వేవెల్ తిరిగి వస్తేగాని ప్రకటన జరుగదట

'గ్లోబ్ ఏజెన్సీ' రాజకీయ విలేఖరి అభిప్రాయం

లండన్, ఏప్రిల్ 10: లార్డ్ వేవెల్ సంప్రతింపులు చకచకా జరుగుతున్నాయి. ఈవారం చివరలో మంత్రివర్గం భారత సమస్యను గురించి ఆలోచిస్తుంది. వేవెల్ ఎమెరీల సంభాషణల పర్యవసానాన్ని వీరు పర్యాలోచిస్తారు.

వేవెల్ చాలామంది మంత్రులను కలుసుకొని మాట్లాడారు. ముఖ్యంగా యుద్ధవిషయాలతో ఉన్న మంత్రులతో మాట్లాడాడు. తత్ఫలితంగా తన పథకాలు ఒకరూపం చెందుతున్నాయనే అతడు భావిస్తున్నాడు.

ఈవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో భారతదేశం తరఫున చర్చ ప్రారంభించేది ఎమెరీయే. కాని వేవెల్ కూడా ఆహ్వానంమీద సమావేశానికి హాజరు కావచ్చు.

ఈ విషయమై వైస్రాయ్ భారతదేశానికి తిరిగి వెళ్లేవరకూ ప్రకటన ఏమీ వెలువడేటట్లు లేదు. ఆయన వచ్చేవారం చివరిలోగా వెళ్లేసూచనలు లేవు. అంటే ఈలోగా మంత్రివర్గం మరికొన్ని సార్లు సమావేశం అవవచ్చు. ఇక్కడ్నించి వెళ్లే ముందే వేవెల్ చేత ఒక ప్రకటన చేయించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని, తన కార్యవర్గముతో అన్ని విషయాలూ సంప్రతించందే [illegible]

వైస్రాయ్ ఇప్పట్లో ఏమీ ప్రకటన చేసేటట్లు లేదు. ఆ సలహాలు కార్యవర్గ సభ్యులకే సర్వ కార్యాలనూ అంటకట్టి, వైస్రాయ్‌ని రికామీగా ఉంచడానికి ఉద్దేశింపబడినా యని ఒక పరిశీలకుడు అన్నాడు.

వైస్రాయ్ తాత్కాలిక ప్రభుత్వస్థాపనకు తోడ్పడే ప్రతిపాదనలను తీసుకుపోవచ్చునని, ఐతే ఆ ప్రతిపాదనలు ప్రస్తుత రాజ్యాంగానికి అనుగుణంకానే ఉంటాయనీ, ఉంటే ఏమన్నా కొద్దిమార్పులుంటాయనీ అనుకొంటున్నారు కాంగ్రెస్ వారి నందరినీ విడుదల చేయడం జరుగుతుందనే అనుకొంటున్నారు, కాని, విడుదలవల్ల కాంగ్రెసుకు లొంగిపోయినట్లుగా గానీ, 1942 తీర్మానాన్ని ఉపేక్షించడానికి అంగీకరించినట్లుగా గానీ యెంచడానికి వీలులేదని కూడా భావిస్తున్నారు.

కార్యవర్గసభను తిరిగి ఏర్పరచడంలో కాంగ్రెసువారిని కూడా అందులో పాల్గొనవలసిందని కోరవచ్చునట.

బ్రిటీషు మంత్రివర్గమువారి ఐక్యము

కార్మికపక్ష ఉద్రేకం తగ్గింది

లండన్, ఏప్రిలు 11: జర్మని సంపూర్ణముగా పడిపోయేవరకున్నూ బ్రిటీషు మంత్రివర్గమువారు అందరున్నూ కలిసి పని చేయదలచినారు. ఈవిధముగాచేసి కోయలిషన్ మంత్రివర్గాన్ని సుస్థిరముచేయదలచినారు. కోయలిషన్ మంత్రివర్గమువారి [illegible] ఈ విధముగా మారిపోయింది. పార్లమెంటు మెంబర్లువారి వారి ఎన్నిక స్థానాలలో ఏమీ మాట్లాడరు అని అనుకోడానికి వీలులేదు. కాని మంత్రివర్గమువారు అతిగంభీరముగా ప్రవర్తించదలచినారు.

రూజ్‌వెల్ట్ జీవిత సంగ్రహం

అమెరికా సంయుక్తరాష్ట్రాలకి 32-వ అధ్యక్షుడుగా ఫ్రాంక్లిన్ డిలానో రూజ్‌వెల్టు 1933 లో ఎన్నిక అయినాడు. అమెరికన్ రిపబ్లిక్ ఏర్పడిన మొదలు 1789 నుంచి 1933 వరకు 31 మంది అధ్యక్షులైనారు. 1933 మొదలు కాలం చేసేవరకూ రూజ్‌వెల్టే ఈ 12 సంవత్సరాలూ అధ్యక్షుడుగా ఉన్నాడు. ఈయన దూరబంధువు థియొడర్ రూజ్‌వెల్టు 1901–1908 సంవత్సరాల్లో అధ్యక్షుడైనాడు. ఇంతవరకు ఎవరూ నాలుగుసార్లు వరసాగ్గా అధ్యక్షులైంది లేరు. థామసు జెఫర్సన్, జేమ్సు మాడిసన్, జేమ్సు మన్రో, ఆండ్రూ జాక్సన్, యులిసిస్ గ్రాంట్, కాల్విన్ కూలిడ్జు మాత్రమే మూడుసార్లు ఎన్నికలయినారు.

రూజ్‌వెల్టు న్యూయార్కులో హైడ్‌పార్కులో 1882 జనవరి 30-వ తేదిన ... కుటుంబంలో ... న్యాయశాస్త్రం చదివి 1907 సం॥లో న్యాయవాది వృత్తి ప్రారంభించాడు.

మొదట్లో రాజకీయంగా చేసింది ఏమంతలేదు కాని న్యూయార్కులోని ...

... 1901 లో అధ్యక్షుడు మెకిన్లీ హత్యచేయబడ్డాడు. మళ్ళీ 1933లో రూజ్‌వెల్టు హత్యకు ఈ ప్రయత్నం జరిగింది.

రూజ్‌వెల్టు 1944 ఏప్రిల్ 8 న హైడ్‌పార్కు నివేశనం 33 ఎకరాల మేడ యావత్తూ అమెరికా ప్రభుత్వానికి దానపట్టా వ్రాసి ఇచ్చాడు. తనూ తనపిల్లలూ బతికి ఉన్నంతవరకూ స్వంతంగా అనుభవించేట్టు షరతు పెట్టాడు. పూర్వాధ్యక్షులు తామస్ జెఫర్సన్, జార్జివాషింగ్టనూ ఇలాగే తమ నివాసస్థలాలను దేశానికి దానం చేశారు.

మరికొన్ని వివరాలు

ఫ్రాంక్లిన్ డిలానో రూజువెల్టు వెనక ఒకప్పుడు న్యూయార్కు గవర్నరు. నౌకాశాఖ సహాయమంత్రి అమెరికా సంయుక్త రాష్ట్రాలకు 4 సార్లు అధ్యక్షుడు. నాలుగోసారి అధ్యక్షుడవటానికి ఈయనే మొదలు. 1933 లో 70 లక్షల ఓట్ల మెజారిటీతో గెలిచాడు. అప్పటి ప్రత్యర్థి హూవర్ అప్పటికే ఓసారి అధ్యక్షుడైనాడు. 110 లక్షల ఓట్ల మెజారిటీ. అప్పటి అభ్యర్థి ఆల్ఫ్రెడ్ లాండన్. 1940 లో 50 లక్షల ...

40 కోట్ల ముఖాల భారతమాత రమ్మని పిలిచింది

నారీ శిక్షాశిబిరంలో గాంధిజీ

బొంబాయి, ఏప్రిల్ 12: బొంబాయి శివారు గ్రామము బోరివిల్లి లో కస్తూరిబాయి మెమోరియల్ ట్రస్టు తాలూకు శిక్షణము పొందుతున్న యనభైమంది స్త్రీలకు గాంధీ మహాత్ముడు డెబ్భయి నిముషాలు ఉపన్యాసము ఇచ్చినాడు. స్త్రీ సేవికలకు మామూలుగా వచ్చే ఇబ్బందులను గురించి ముచ్చటించినాడు.

ఈ బోరివిల్లి శిబిరాన్ని శ్రీమతి మృదులా బేన్ సారాబాయి నెలకొల్పినది. నిన్న సాయంత్రము నాల్గుగంటలకు శిబిరము అంతా తిరిగి మైదానములో స్త్రీల సమావేశములో గాంధీమహాత్ముడు ఉపన్యసించినాడు. ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు వచ్చి ఫోటోలు ఎత్తినారు. ఆ ఫోటోలు తీస్తూ ఉండగానే మహాత్ముడు ఉపన్యాసము ఆరంభించినాడు. "జీవితములో ప్రతివిషయానికీ ఒక సమయమూ ఒక స్థానమూ ఉంది. నేను నా అంతర్వాణిని వినడానికి సాధన చేసినాను. శిక్షణమువల్ల అది సాధ్యము అయింది. ఎక్కడయినా ...

... అయిష్టము అవుతుందని ... ప్రాక్ మిక విశ్వాసాన్ని మానుకో ... లో సృష్టిక ... విషయములో నా!

సుగుణాలు దుర్గుణాలు

శ్రీమతి మృదులాబేన్ ... సుగుణాలు ఏమిటి దుర్గుణాలు ఏమిటి అని ప్రశ్నించినది. ఇండియన్ల ఎన్నో లోపాలున్నవి. ఇండియా బానిస దేశము. ఈ బానిసత్వము బ్రిటిషు వారి కన్న పూర్వమునుంచి కూడా ఉంది. పిచ్చి ఆచారాలకు మూఢనమ్మకాలకూ బానిసలు కావడము అనేది బానిసత్వములో మరీ దారుణమయిన విషయము. ఈ సంగతి నాకు తెలుసు. ఇండియనుల విషయములో కొన్నిటికి నేను ఎంతో సంతోషపడుతాను. అలాంటిది నాకు ఎక్కడా కలగలేదు. నేను ఇంగ్లాండు దేశములో నివసించినాను. మంచి నడివయస్సులో దక్షిణాఫ్రికాలో ఉన్నాను. ఆ రెండు దేశాలలోనూ నివాసము ఏర్పాటు చేసుకో బుద్ధి పుట్టలేదు. ఒకప్పుడు ఒకానొక స్నేహితుడి ప్రశ్నకు సమాధానము వ్రాస్తూ నా తల్లి ఒడిలో చనిపోవలెనని కోర్కె ఉన్నట్టు చెప్పినాను. నా జన్మహేతువు అయిన మాత దుర్బల శరీరిణి. ఎన్నడో మరణించింది. భరతమాత మాత్రము యనభైకోట్ల హస్తాలతో ఎనభైకోట్ల పాదాలతో నలభై కోట్ల ముఖ గహ్వరాలతో ...

'రెండు ముఖాలా యుద్ధం సాగిస్తాము'

కొత్త అధ్యక్షులు ట్రూమన్‌గారి ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 12: అమెరికా కొత్త అధ్యక్షులు ట్రూమన్ గారు యుద్ధాన్ని గురించి ప్రథమంగా ఇట్లా ప్రకటించినారు: "తూర్పు పడమర దిశలు రెండు ముఖాలా మా బలం కొద్దీ జయం చేకూరేవరకూ యుద్ధం సాగిస్తాము."

రూజ్‌వెల్టుగారి హయాములో మంత్రులుగా వున్నవారి నందరినీ తమ యథాస్థానాల్లో తమ తమ విధులు నిర్వర్తించవలసిందిగా ట్రూమన్ గారు కోరారు. మంత్రుల తరఫున ట్రూమన్ గారికి తప్పక సాయపడెదమని హెర్జుల్లు ఇన్సెగారు సమాధాన మిచ్చారు.

అధ్యక్షుని తుదిపల్కులు

వాషింగ్టన్, ఏప్రిల్ 12: అధ్యక్షులు రూజ్‌వెల్టుగారు అవసానదశలో చిట్టచివర అన్న మాటలివి: "భరించలేని తలనొప్పితో బాధపడుతున్నాను." ఈ మాటలను వారు కమాండరు బ్రూయిన్ గారితో అన్నారు.

స్పెయిను యుద్ధం ప్రకటించునా?

సాంఘిక స్వాతంత్ర్యము

అస్పృశ్యతానివారణ

ధనవంతుల ప్రాధాన్యత లేదు

సైకిల్ పన్ను రద్దు

నాయకుల విడుదల

కామన్సులో అమెరీ ప్రకటన

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T. Madras.